# రౌడీషీటర్లపై పునఃపరిశీలన చేయాలి

- గంజాయి విక్రయదారులపై హిస్టరీ షీట్ నమోదు చేయాలి
- నేర సమీక్షలో ములుగు ఎస్పీ శబరీష్


మాట్లాడుతున్న ఎస్పీ శబరీష్

ములుగురూరల్, ఆగస్టు 28: రౌడీషీట్‌గా నమోదై తప్పు తెలుసుకొని మంచి ప్రవర్తనతో ఉన్న రౌడీషీటర్లపై అధికారులు పునఃపరిశీలన చేయాలని జిల్లా ఎస్పీ శబరీష్ సూచించారు. బుధవారం ఎస్పీ తన కార్యాలయంలో పోలీస్ అధికారులతో నెలవారీ నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించి మాట్లాడారు. గంజాయి తరలించిన, విక్రయించిన వారిపై హిస్టరీ షీట్ నమోదు చేయాలన్నారు. నిఘా వ్యవస్థను బలోపేతం చేసి పట్టుబడిన వ్యక్తులపై చర్యలు చేపట్టాలన్నారు. పెండింగ్ కేసులు, ప్రజావాణి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలన్నారు. సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఓఎస్డీ మహేశ్ బాబా సాహెబ్ గీతే, ఏటూరునాగారం ఏఎస్పీ శివం ఉపాధ్యాయ, అదనపు ఎస్పీ సదానందం, డీఎస్పీలు రవీందర్, రాములు, సీఐలు శంకర్, రవీందర్, శ్రీనివాస్, కుమార్, ఎస్సైలు వెంకటేశ్వర్‌రావు, సతీశ్, కమలాకర్, శ్రీకాంత్‌రెడ్డి, తాజొద్దీన్, సూరి, హరీశ్, కృష్ణప్రసాద్, తిరుపతి, వెంకటేశ్, డీసీఆర్‌బీ ఎస్సై షేక్ మస్తాన్ పాల్గొన్నారు.

# పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి


సూచనలిస్తున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో

మంగపేట, ఆగస్టు 28 : పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని ఐ టీడీఏ డిప్యూటీ డీఎంహెచ్‌వో క్రాంతికుమార్ సూచించారు. మండలంలోని మారుమూల గిరిజన గ్రామాలు దోమెడ, తక్కళ్లగూడెంను బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య ఉప కేంద్రాల ద్వారా గూడేలకు అందుతున్న వైద్య సేవలపై స్థానికులను అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుత వాన కాలంలో నివాసాల చుట్టూ నీటి నిల్వలు లేకుండా జాగ్రత్త పడాలని సూచించారు. కాచి చల్లార్చిన నీటినే తాగాలన్నారు. పౌష్టికాహారం తీసుకోవాలని స్థానికు లకు తెలిపారు. జ్వరాలు సోకితే ప్రభుత్వ వైద్యశాలకు వచ్చి చికిత్స పొందాలన్నారు. ఆయన వెంట వైద్య అధికారి నిఖిల్ ఉన్నారు.

# గజ్జెల సుమన్‌కు మదర్ థెరిసా అవార్డు


అవార్డు తీసుకుంటున్న సమన్

ఏటూరునాగారం, ఆగస్టు 28 : మండల కేంద్రానికి చెందిన గజ్జెల సుమన్‌కు మదర్ థెరిసా జాతీయ సేవా పురస్కారం లభించింది. విజయవాడలోని హనుమంతరాయ పౌర గ్రంథాలయంలో మదర్ సర్వీస్ సొసైటీ రెండో వార్షికోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీ, తెలంగాణ, కర్ణాటక, ఒడిస్సా రాష్ట్రాల్లో కళా, సాంస్కృతిక, సేవా రంగాల్లో కృషి చేస్తున్న వారిని గుర్తించి వివిధ పురస్కారాలు ప్రదానం చేశారు. ఇందులో ఏటూరునాగారం మండలకేంద్రానికి చెందిన గజ్జెల సుమన్ కూడా ఉన్నారు. మదర్ సర్వీస్ సొసైటీ ఫౌండర్ మల్లాది ప్రసాద్‌రావు, హ్యూమన్ రైట్స్ ఫౌండేషన్ నేషనల్ చైర్మన్ దాసు, మనం ఫౌండేషన్‌వ్యవస్థాపక అధ్యక్షుడు బుల్లిబాబు జాతీయ పురస్కారం అవార్డు అందజేసి, శాలువా కప్పి సన్మానించారు. అనేక సేవలు, రక్తదానం చేసిన సుమన్ ఈ అవార్డుకు ఎంపికావడంపై పలువురు మిత్రులు అభినందనలు తెలిపారు.

# ఇసుక అక్రమ రవాణాను ఆపేయాలి

ములుగురూరల్, ఆగస్టు 28 : ములుగు జిల్లాలో జరుగుతున్న ఇసుక అక్రమ రవాణాను నిలిపేయాలని గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ పోరిక గోవింద్‌నాయక్ ప్రభుత్వాన్ని బుధవా రం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అధికలోడ్‌తో వెళ్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. యథేచ్ఛగా జరుగుతున్న ఇసుక అక్రమ రవాణాను ములుగులో ఆపే నాథుడే కరవయ్యార న్నారు. ఇప్పటికైనా కలెక్టర్ స్పందించాలని కోరారు.


**VAAGDEVI ENGINEERING COLLEGE**
EAPCET Code: VGWL
Autonomous, Accredited by NAAC with"A+" Grade
Private Un-Aided Non-Minority, Approved by AICTE, New Delhi & Affliated to JNTUH
Khammam Road, Bollikunta, Warangal - 506005, Telangana State.

**EAPCET- 2024 SPOT ADMISSIONS**

A few seats are available in **ECE** branch. Interested eligible candidates who have not taken admission in any other institution can apply in person on or before **02-09-2024 by 02:00pm.** Students are advised to attend Spot Admissions with all Original Certificates and tuition fee. Admissions will be made as per the guidlines issued by the Convener TGEAPCET-2024.

**Note: The Candidates admitted under Spot Admissions are not eligible for any fee reimbursement/ Scholarship.**

Date: 28-08-2024 Sd/-Principal

Contact No. 8886536969 | www.vecw.edu.in

**SUMATHI REDDY** INSTITUTE OF TECHNOLOGY FOR WOMEN
Learning at its best
(SR Educational Academy)
College Code | SRIW
Ananthasagar, Hasanparthy, Hanumakonda - 506 371
Email: principal@sritw.org, www.sritw.org
Mobile: +91 90526 36390, 96181 22472
Approved by AICTE | Affiliated to JNTUH | Accredited by NAAC with 'A' Grade | Accredited by NBA

**SPOT ADMISSIONS : TGEAPCET- 2024-25**

Few seats are available in **I-B.Tech CSE, CSE(AI&ML), CSE(DS), CSE(Cyber Security) and ECE** branches for the academic year 2024-25. Interested eligible candidates who have not taken admission in any other institution can attend for Spot Admissions on **31.08.2024 at 10:00a.m.** Students are advised to attend Spot Admissions with all original certificates and necessary fee.

Admissions will be made as per the guidelines issued by the Convenor, TGEAPCET-2024.

Note: The Candidates admitted under Spot Admissions are not eligible for fee reimbursement/scholarship.

Date:29.08.2024 Sd/- Secretary & Correspondent

**KAKATIYA INSTITUTE OF TECHNOLOGY & SCIENCE**
Estd 1980 KITSW
WARANGAL-506015
(An Autonomous Institute under Kakatiya University, Warangal)
NIRF 2024 Rank Band: 201-300; NAAC-'A' Graded Institute; ISO 9001:2015
Ph No. 7382564888, 9392055211 website: www.kitsw.ac.in

**SPOT ADMISSIONS – FIRST YEAR B.TECH.**

Date: 30.08.2024 (Friday); Time: 11.00 a.m.

Few seats are available in ECI, EEE, ME & CE

For more details, please visit college website: www.kitsw.ac.in

Candidates may attend for spot admission with all original certificates (TGEAPCET-2024 Hall Ticket/Rank Card, SSC Memo, Intermediate Marks Memo, Study Certificates, Caste Certificate, Transfer Certificate etc.) along with the Tuition fee/Other fee of **Rs. 1,35,500/- at 11.00 a.m. on 30.08.2024** at the office of the Institute. A processing fee of Rs. 1300/- or Rs. 2100/- will be collected from TGEAPCET-2024 Qualified or Not Qualified candidates respectively.

Spot admissions will be made as per the guidelines prescribed by the Convener, TGEAPCET-2024 (Admissions).

CONTACT FOR SPOT ADMISSIONS: 9866111404

Date: 28.08.2024 Sd/- CHAIRMAN


# ల్యాండ్ బ్యాంక్ ఏర్పాటు చేయాలి

- భూపాలపల్లి కలెక్టర్ రాహుల్ శర్మ
- కాటారంలో సుడిగాలి పర్యటన


సబ్ కలెక్టర్ కార్యాలయ ఏర్పాటుకు యూత్ ట్రైనింగ్ సెంటర్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్‌శర్మ

కాటారం, ఆగస్టు 28 : కాటారం రెవెన్యూ డివిజన్‌లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రభుత్వ భూమి అవసరం ఉందని, ల్యాండ్ బ్యాంక్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన కాటారంలో సుడిగాలి పర్యటన చేశారు. సబ్ కలెక్టర్ కార్యాలయం ఏర్పాటుకు వివిధ భవనాలను పరిశీలించారు. ప్రభుత్వ భూముల పరిరక్షణపై ఆయా శాఖల అధికారులతో సమీక్షించారు. అనంతరం కొత్తపల్లిలో ఎల్‌ఆర్‌ఎస్ ప్రక్రియ, పలు పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేశారు. రెవెన్యూ కార్యాలయంలో రెవెన్యూ, అటవీ, ఐటీఐ, టీజీఐఐసీ అధికారులతో సమావేశం నిర్వహించి మాట్లాడారు. కాటారంలో ఐటీఐ, టీజీఐఐసీ కార్యాలయ నిర్మాణానికి స్థలం కేటాయించగా పనులు ఎందుకు ప్రారంభించలేదని అసహనం వ్యక్తం చేశారు. ఎంతో ప్రయాసాలకోర్చి ప్రభుత్వ భూమి కేటాయించామని తక్షణమే పనులు చేపట్టాలని సూచించారు. రెండు రోజుల్లో పనులు ప్రారంభించకపోతే నివేదికలు అందజేయాలని తహసీల్దార్‌ను ఆదేశించారు. ప్రభుత్వ సర్వే నంబర్ భూములు రిజిస్ట్రేషన్ చేయకుండా పటిష్ట రక్షణ చర్యలు చేపట్టాలని, అందుకు రిజిస్ట్రేషన్ శాఖకు లేఖ పంపించాలని సూచించారు. ప్రభుత్వ స్థలంలో ఇండ్ల నిర్మాణాలకు ఇంటి నంబర్స్ కేటాయించొద్దని డీపీవోను ఆదేశించారు. అక్రమ నిర్మాణాలను గుర్తించి వెంటనే కూల్చివేత చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

**ఎల్‌ఆర్‌ఎస్ ప్రక్రియ పారదర్శకంగా జరగాలి**

కొత్తపల్లి గ్రామంలో ఎల్‌ఆర్‌ఎస్ ప్రక్రియను ఆకస్మికంగా తనిఖీ చేసిన కలెక్టర్ పారదర్శకంగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. సర్వే నంబర్ 16, కంభం మధుకర్ స్థలంలో జరుగుతున్న ప్రక్రియ ఆన్‌లైన్ విధానాన్ని పరిశీలించారు. గిర్దావర్, ఇరిగేషన్, ఎంపీవోలు నమోదు చేసిన తర్వాత ఆన్‌లైన్‌లో అదనపు కలెక్టర్ పరిశీలనకు వస్తాయని, అనంతరం కలెక్టర్ ఆమోదించాల్సి ఉంటుందన్నారు. స్థలానికి నాలుగు పక్కల హద్దులు ఆన్‌లైన్‌లో నమోదు చేసి ఎంత మొత్తం చెల్లించాలో ధర నిర్ణయించనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన ధర ప్రకారమే చెల్లింపులు చేయాల్సి ఉంటుందన్నారు.

**సబ్ కలెక్టర్ కార్యాలయ ఏర్పాటుకు భవనాల పరిశీలన**

కాటారంలో సబ్ కలెక్టర్ కార్యాలయం ఏర్పాటుకు యూత్ ట్రైనింగ్ సెంటర్‌తోపాటు ఆర్‌అండ్‌బీ భవనాలను పరిశీలించారు. కార్యాలయానికి అనువుగా ఉండే భవనాలను ఎంపిక చేసి త్వరలోనే సేవలను ప్రజలకు అందుబాటులోకి తీసుకవస్తామని కలెక్టర్ చెప్పారు.

**విద్యాసంస్థలు, యూత్ శిక్షణ కేంద్రం తనిఖీ**

అనంతరం యూత్ శిక్షణ కేంద్రం, కేజీబీవీ, గిరిజన రెసిడెన్షియల్ పాఠశాలలను జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ చేశారు. విద్యార్థులతో పాఠాలు చదివించి సంతృప్తి వ్యక్తం చెందారు. సంక్షేమ వసతి గృహాల్లో సోలార్ హీటర్లు, ఆర్‌వో ప్లాంట్స్ ఏర్పాటుకు మండల ప్రత్యేక అధికారుల ద్వారా ప్రతిపాదనలు పంపాలని సూచించారు. గిరిజన రెసిడెన్షియల్ పాఠశాలలో డార్మెటరీ అప్పగించకపోవడంతో విద్యార్థులు ఆరుబయట భోజనం చేయాల్సి వస్తుందని తక్షణమే డార్మెటరీ అప్పగించాలని సంక్షేమ శాఖ డీడీని ఆదేశించారు. యూత్ ట్రైనింగ్ కేంద్రంను సందర్శించి అసంతృప్తి వ్యక్తం చేశారు. భవనం నిర్వహణ లోపంతో నిరుపయోగంగా ఉందనీ, వారం రోజుల్లో వినియోగంలోకి తేవాలని ఆదేశించారు. నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు.

**పీహెచ్‌సీలో కలియదిరిగిన కలెక్టర్**

అనంతరం పీహెచ్‌సీలో రోగుల వద్దకు వెళ్లి ఆప్యాయంగా పలకరిస్తూ వారి ఆరోగ్య పరిస్థితి, వైద్య సేవలపై ఆరా తీశారు. ఓపీ రిజిస్టర్‌ను, ల్యాబ్‌లను పరిశీలించారు. జ్వరాల నియంత్రణకు ఇంటింటి సర్వే చేయాలని, అత్యవసర మందులు అందుబాటులో ఉంచుకోవాలని ఆదేశించారు. మహదేవపూర్, పలిమెల, మహాముత్తారం, మల్హర్ మండలాల్లో వైద్యుల నివాస గృహాలు నిర్మాణానికి ప్రతిపాదనలు అందజేయాలని సూచించారు. అనంతరం బాలాజీ హాస్పిటల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రైవేటు ఆస్పత్రిలో వైద్య సేవల ధరల పట్టి ఉండాలని ఆదేశించారు. వైద్యాధికారులు కూడా తరచుగా ప్రైవేటు దవాఖానలను తనిఖీ చేయాలన్నారు. నిబంధనలు పాటించని ఆస్పత్రులపై చర్యకు నివేదికలు పంపించాలని ఆదేశించారు. వేర్వేరుగా జరిగిన కార్యక్రమాల్లో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, డీఎంహెచ్‌వో మధుసూదన్, డీపీవో నారాయణరావు, ఆర్డీవో మంగీలాల్, త హసీల్దార్ నాగరాజు, ఎంపీడీవో బాబు, ఎంపీ వో వీరస్వామి, ఐటీఐ, కేజీబీవీ ప్రిన్సిపాల్ భిక్షపతి, సునీత, టీజీఐఐసీ డీఈ శరత్‌చంద్ర, ఫారె స్టు రేంజర్ ఆసిఫ్ అలీ, మౌనిక పాల్గొన్నారు.

# ములుగు దవాఖానను సందర్శించిన గవర్నర్

**విషపురుగు కాటుకు గురైన కానిస్టేబుల్‌కు పరామర్శ**


కానిస్టేబుల్ ప్రశాంత్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుంటున్న గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ

ములుగురూరల్, ఆగస్టు 28 : ములుగు జిల్లాలో రెండు రోజుల పర్యటన అనంతరం బుధవారం తిరుగు ప్రయాణంలో గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ, మంత్రి సీతక్కతో కలిసి ములుగు దవాఖానను సందర్శించారు. రోగులకు అందుతున్న వైద్య సేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం రోగులకు పండ్లు పంపిణీ చేశారు. వెంకటాపూర్ మండలంలోని అటవీ ప్రాంతంలో బందోబస్తులో ఉన్న ఏఆర్ కానిస్టేబుల్ ప్రశాంత్‌కు విషపురుగు కుట్టి దవాఖానలో చికిత్స పొందుతుండగా గవర్నర్ కానిస్టేబుల్ వద్దకు వెళ్లి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. ఆయన వెంట ప్రిన్సిపల్ సెక్రటరీ బీ వెంకటేశం, కలెక్టర్ టీఎస్ దివాకర, ఎస్పీ డాక్టర్ పీ శబరీష్, దవాఖాన సూపరింటెండెంట్ జగదీశ్వర్, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ మోహన్‌లాల్ ఉన్నారు.

# విద్యాదానం గొప్పది

**భూపాలపల్లి అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు**

భూపాలపల్లి రూరల్, ఆగస్టు 28 : విద్యాదానం మహా గొప్పదని అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం తన ఛాంబర్‌లో జిల్లా గ్రంథాలయ సంస్థ సర్వసభ్య సమావేశం నిర్వహించగా ఆయన మాట్లాడారు. పోటీ పరీక్షలకు సన్నద్ధం అయిన అభ్యర్థులు వారి వద్ద నిరుపయోగంగా ఉన్న పుస్తకాలు పేదల ఉపయోగానికి గ్రంథాలయాలకు ఇవ్వాలని సూచించారు. వాటిని రిజిస్టర్‌లో నమోదు చేయాలని కార్యదర్శిని ఆదేశించారు. గ్రూప్ 1, 2, 4 పోటీ పరీక్షలకు సన్నద్ధమవుతున్న విద్యార్థులకు ఇన్స్‌ఫ్రేషన్‌గా ఉండేందుకు అనుభవం, అవగాహన ఉన్న ప్రముఖులతో విద్యార్థులకు మోటివేషనల్ తరగతులు నిర్వహించాలన్నారు. గ్రంథాలయాల్లో ఉన్న అన్ని పుస్తకాల వివరాలు అందజేయాలన్నారు. గ్రామ పంచాయతీల్లో నూతన రీడింగ్ రూముల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా 12 అంశాలను కమిటీ ఆమోదించినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. సమావేశంలో గ్రంథాలయ కార్యదర్శి టీ శ్రీలత, డీపీవో నారాయణరావు, డీపీఆర్వో శ్రీనివాస్, విద్యాశాఖ సహాయ కార్యదర్శి భద్రయ్య, లైబ్రేరియన్ చంద్రమౌళి పాల్గొన్నారు.


సర్వసభ్య సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు

# దేవాదులను సందర్శించనున్న మంత్రి ఉత్తమ్

**ఏర్పాట్లను పరిశీలించిన కలెక్టర్ టీఎస్ దివాకర**


అధికారులకు సూచనలిస్తున్న కలెక్టర్

ములుగు, ఆగస్టు 28 (నమస్తేతెలంగాణ)/కన్నాయిగూడెం : ములుగు జిల్లా కన్నాయి గూడెం మండలంలోని తుపాకులగూడెం గ్రామం వద్ద ఉన్న దేవాదుల పంప్ హౌస్‌ను రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి శుక్రవారం సందర్శించనున్నారు. హైదరాబాద్ నుంచి హెలీ క్యాప్టర్ ద్వారా ఉదయం 8 గంటల కు బయలుదేరి 9 గంటలకు దేవాదుల పంపుహౌస్ వద్దకు చేరుకుంటారు. 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు దేవాదుల ప్రాజెక్ట్ అధికారులతో సమీక్ష నిర్వహించడంతో పాటు మంత్రి పంపుహౌస్ మోటర్ల పనితీరును, ఎత్తిపోతల విధానాన్ని పరిశీలించనున్నారు. కాగా, మంత్రి పర్యటన సందర్భంగా కలెక్టర్ టీఎస్ దివాకర బుధవారం హెలిప్యాడ్‌తో పాటు ఇతర ఏర్పాట్లను పరిశీలించారు. దేవాదుల ఇంటెక్ వెల్ పంప్ హౌస్‌ను పరిశీలించారు. హెలీప్యాడ్, రహదారి, రివ్యూ సమావేశ ఏర్పాట్లను పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయన వెంట ఇరిగేషన్ చీఫ్ ఇంజినీర్ విజయ్‌భాస్కర్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ జగదీశ్, ఈడీ ప్రవీణ్, శరత్, తహసీల్దార్ సలీం పాల్గొన్నారు.

# కాళేశ్వరంలో కృష్ణాష్టమి వేడుకలు


ఉట్టి కొడుతున్న ఆలయ సిబ్బంది

కాళేశ్వరం, ఆగస్టు 25 : కాళేశ్వరాలయ అనుబంధ సీతారాముల ఆలయంలో బుధవారం అర్చకులు రామచార్యుల ఆధ్వర్యంలో స్వామి వారి ఉత్సవ విగ్రాహాలను ఉదయం గ్రామంలో సేవ తీశారు. అనంతరం ఆలయంలో ఆవరణంలో ఉట్టి కొట్టారు. ఈ కార్యక్రమంలో ఈవో మారుతి పాల్గొన్నారు.

# ఎయిడ్స్‌పై అవగాహన కలిగి ఉండాలి

భూపాలపల్లి రూరల్, ఆగస్టు 28 : హెచ్‌ఐవీ, ఎయిడ్స్‌పై అవగాహన కలిగి ఉండాలని జిల్లా ఎయిడ్స్, లెప్రసీ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఉమాదేవి విద్యార్థులకు సూచించారు. బుధవారం డీఎంహెచ్‌వో మధుసూదన్ ఆదేశాల మేరకు భూపాలపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో యూత్ ఫెస్ట్ నిర్వహించారు. అనంతరం మారథాన్ రెడ్ రన్ కార్యక్రమాన్ని ఉమాదేవి జెండా ఊపి ప్రారంభించి మాట్లాడారు. 18 ఏండ్లు నిండిన వారందరూ రక్తదానం చేయాలని సూచించారు. హెచ్‌ఐవీ సోకిన వారిని చిన్నచూపు చూడొద్దన్నారు. మందులు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు హెచ్‌ఐవీ, ఎయిడ్స్, టీబీపై క్విజ్ కాంపిటేషన్ పోటీలు నిర్వహించారు. మారథాన్ రెడ్ రన్, డ్రామా, క్విజ్‌లో గెలుపొందిన వారికి ప్రోగ్రాం ఆఫీసర్ ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు, నగదు, ప్రశంస పత్రాలు అందజేశారు. దిశా క్లస్టర్ ప్రోగ్రాం మేనేజర్ జ్యోతి, సీఎస్‌వో సారయ్య, డీఎండీవో సాయి, ప్రభుత్వ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ రుక్సాన, జూనియర్ కళాశాల లెక్చరర్ రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

# రుణమాఫీ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

**ఎస్‌బీఐ ఆర్‌ఎం షేక్ అబ్దుల్ రహీం**

గోవిందరావుపేట, ఆగస్టు 28 : రుణమాఫీ పొందని రైతుల సమస్యలను పరిష్కరించేందుకు బ్యాంకు అధికారులు కృషి చేయాలని ఎస్‌బీఐ ఆర్‌ఎం షేక్ అబ్దుల్ రహీం కోరారు. మండలకేంద్రంలోని ఎస్‌బీఐ బ్యాంక్ ఆవరణలో రుణమాఫీ కాని రైతులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు తమ సమస్యలను ఆర్‌ఎం దృష్టికి తీసుకెళ్లారు. బ్యాంకు అధికారుల పొరపాట్లతో పాటు కొన్ని తప్పిదాలతో తాము రుణమాఫీ పొందలేక పోయామని, పహణీ మీద పంట రుణాలు తీసుకున్న రైతులకు రుణమాఫీ వర్తింపజేయాలని, రైతులు, ఖాతాదారులపై బ్యాంకు అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని సంబంధిత రైతులు ఆర్‌ఎం దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు, ఖాతాదారులపై నిర్లక్ష్యం వహించినా, సమాధానం ఇవ్వకున్నా ఆధారపూర్వకంగా ఫిర్యాదు చేస్తే వారిని సస్పెండ్ చేస్తామని రైతులకు హామీ ఇచ్చారు. అన్ని అర్హతలు ఉండి బ్యాంకు అధికారులు రుణాలు ఇవ్వకుంటే తనకు ఫిర్యాదు చేస్తే 48 గంటల్లో సమస్య పరిష్కరిస్తానని తెలిపారు. ఈ సమావేశంలో బ్యాంకు మేనేజర్ సూర్య ప్రకాశ్‌రావు, ఫీల్డ్ ఆఫీసర్ లక్ష్మణ్, ఏవో జితేందర్‌రెడ్డి, ఏఈవో గోపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

# హెల్త్ ఎమర్జెన్సీని ప్రకటించాలి


మాట్లాడుతున్న సతీశ్

వెంకటాపురం(నూగూరు), ఆగస్టు 28 : ఏజెన్సీలో హెల్త్ ఎమర్జెన్సీని ప్రకటించాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ జిల్లా కన్వీనర్ సతీశ్ అన్నారు. మండలకేంద్రంలోని ఆర్‌అండ్‌బీ గెస్ట్ హౌస్ వద్ద ఉపాధ్యక్షుడు తాటి రాంబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఏజెన్సీ మండలాల్లో రోజు రోజుకు సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయన్నారు. వ్యాధుల నియంత్రణకు చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించి అవగాహన కల్పించాలని, ఇంటింటా సర్వే చేపట్టి జ్వర లక్షణాలున్న వారికి చికిత్స చేయాలన్నారు. రాచపల్లి, మల్లాపురం, సీతారాంపూర్, ముత్తారం, రామచంద్రాపురం గ్రామాల్లో విషజ్వరాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందికి గురవుతున్నారని వాపోయారు. మండలాధ్యక్షుడు కిష్టబాబు, ఉపాధ్యక్షుడు తాటి రాంబాబు, బొగ్గుల గోపి, కే సంతోష్, బీ కన్నయ్య, ముత్తయ్య, శంకర్ పాల్గొన్నారు.



శంకుస్థాపన చేస్తున్న ఉత్సవ కమిటీ సభ్యులు

# నవరాత్రి ఉత్సవాల నిర్వహణకు శంకుస్థాపన

వాజేడు, ఆగస్టు 28 : సెప్టెంబర్‌లో నిర్వహించనున్న వినాయక నవరాత్రోత్సవాల్లో భాగంగా మండలంలోని నాగారంలో తాత్కాలిక నిర్మాణ పనులకు బుధవారం ఉత్సవ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో శంకుస్థాపన చేశారు. ఏటా తాత్కాలిక నిర్మాణ పనులు ప్రారంభిస్తారని కమిటీ నిర్వాహకుడు సోమ సత్యనారాయణ తెలిపారు.

# అయ్యవారిపేటలో వైద్య శిబిరం

వాజేడు, ఆగస్టు 28 : మండలంలోని పేరూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రం పరిధిలోని అయ్యవారిపేటలో బుధవారం వైద్యాధికారి రహీల్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ప్రజలకు వైద్య పరీక్షలు చేసి, మందులు అందజేశారు. సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా సూచించారు. హెల్త్ అసిస్టెంట్ శ్రీను, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.


రోగులకు పరీక్షలు చేస్తున్న వైద్యాధికారి రహీల్

# ఇసుక క్వారీ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలి

మంగపేట, ఆగస్టు 28 : మండలంలో గోదావరి పరివాహక ప్రాంతాల్లో గిరిజన సొసైటీల పేరు తో ఏర్పాటు చేసిన ఇసుక క్వారీ నిర్వాహకులు నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ ప్రధాన రహదారిపై లారీలు పార్కింగ్ చేసి, ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నాయని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మీనారాయణ ఆరోపించారు. ఈ మేరకు ఆయన బుధవారం విలేకరులతో మా ట్లాడుతూ చుంచుపల్లి, వాడగూడెం సమీప గోదావరి తీరంలోని ఇసుక క్వారీల వద్ద అధికారుల పర్యవేక్షణ కొరవడి క్వారీ నిర్వాహకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. అదనపు బకెట్లు వేస్తుండడంతో ఓవర్ లోడ్ అయి రోడ్లు ధ్వంసమయ్యాయన్నారు. దీంతో తరచూ ప్రమాదాలు జరిగి ప్రజలు మృత్యువాత పడుతున్నట్లు వాపోయారు. అధికారులు ఈ వ్యవహారంపై దృష్టి సారించి చర్యలు చేపట్టాలన్నారు. లేకుంటే ధర్నాకు దిగుతామని హెచ్చరించారు. సమావేశంలో పీఏసీఎస్ చైర్మన్ తోట రమేశ్, జిల్లా నాయకుడు కృష్ణ, మండల ప్రధాన కార్యదర్శి రాజుయాదవ్, శంకర్, కూర్బాన్, నర్సింహారావు, శ్యాంబాబు, చిన్నబాబు, రాజేందర్, శ్రీనివాసాచారి, సంతోష్, రాంమూర్తి, వెంకట్ రెడ్డి, సోషల్ మీడియా ఇన్‌చార్జి శ్రీహరి పాల్గొన్నారు.

# గిరిజన గ్రామ కమిటీ ఎన్నిక

ఏటూరునాగారం, ఆగస్టు 28 : మండల కేంద్రంలోని ఆకులవారి ఘనపూర్‌లో బుధవారం గిరిజన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. గిరిజన తెగలకు చెందిన కోయ, నాయకపోడు, ఎరుకల లంబాడీలకు చెందిన గిరిజనులు పాల్గొన్నా రు. ఈ వర్గాలన్నింటికీ ఐటీడీఏ ద్వారా విద్య, వైద్యం, ఉపాధి అవకాశాలను కల్పించాలని కోరారు. కమిటీ అధ్యక్షుడిగా గండపెల్లి సత్యం, ఉపాధ్యక్షుడి గా జగన్నాథం నాగసాగర్, సునావత్ బలరాం, మ హాలక్ష్మి, సుల్తాన్ లావణ్య, ప్రధాన కార్యదర్శులుగా సరిత, తెల్లం నాగమణి, ప్రచార కార్యదర్శులుగా కే రమేశ్, భరత్, రాజు, కోశాధికారిగా గుమ్మడి కల్యాన్, రాధిక, గౌరవ సలహాదారులుగా రామ్మూర్తి, నర్సయ్య, రాజు, కమిటీ సభ్యులుగా సమ్మయ్య, రాజు, కిరణ్, కిరణ్, నవీన్, ప్రవీణ్, హరీశ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ అధ్యక్షుడు సత్యం మాట్లాడుతూ ఐటీడీఏ కేంద్రంగా గిరిజన గ్రామంలో నివసిస్తున్న ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందేలా చూస్తామన్నారు.

# మాదక ద్రవ్యాల నిర్మూలనపై అవగాహన

వెంకటాపురం(నూగూరు), ఆగస్టు 28 : కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో మండలకేంద్రంలో మాదక ద్రవ్యాల నిర్మూలనపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ముందుగా సంస్థ డైరెక్టర్ రాజు, డీడబ్ల్యూవో స్వర్ణలతా లెనినా, సూపర్‌వైజర్ చంద్రకళ, డీసీపీవో ఓంకార్ యువతతో కలిసి అవగాహన ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాదక ద్రవ్యాల నిర్మూలనలో యువత ముందుండాలని సూచించారు. హరికృష్ణ, సంజీవ, యువత పాల్గొన్నారు.


నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్


**సెప్టిక్ ట్యాంక్ క్లినర్**

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455. NTW-318996

**WANTED HOSPITAL STAFF**

★Pharmacy Boys, Operation Theater Boys & Receptionist / సిస్టమ్ ఆపరేటర్స్ కావలెను. సంప్ర: గార్డియన్ హాస్పిటల్, ములుగు 'X' రోడ్, వరంగల్. 12 to 2 PM. NTW-0418

**PLOTS FOR SALE**



★HNK, KITS College అంబాల రోడ్‌కు & ముచ్చర్ల రోడ్‌కు కొత్తగా వస్తున్న హైవే రోడ్‌కు దగ్గరలో 466.66 గజాలు గల ప్లాటు (40x105) అమ్మబడును. వెంటనే సంప్ర: 9553255936. NTW-14908

**BUSINESS OFFER**

★చాలా పెద్ద చదువులు చదువుకున్న నిరుద్యోగ యువతీ, యువకులకు సువర్ణావకాశం. అతి తక్కువ పెట్టుబడితో ప్రతి నెల అత్యధికంగా సంపాదించుకునే సువర్ణావకాశం. సంప్ర: సెల్: 9502940056. NTW-000

**CHANGE OF NAME**

I, **Md.Thajuddin** F/o. **Amina Firdous** R/o Reddy colony, Hanamkonda declare that I changed my minor daughter name from **Ameena Begum** to **Amina Firdous.**

**CHANGE OF NAME**

I, **Md.Thajuddin** F/o. **Anisa Fatima** R/o Reddy colony, Hanamkonda declare that I changed my minor daughter name from **Reena Begum** to **Anisa Fatima.**

**CHANGE OF NAME**

I, **MOTTU RAVINDER** (NEW NAME) previously called **RAVINDAR METTU** (OLD NAME) R/o H.No. 36-1-48, Dharmaram Village, Geesugonda Mandal, Warangal Dist - 506330, Teangana State, India Solemnly declare.

**గమనిక**

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే

ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777618
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777559
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565